www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
1
ఆదివారం 15 జనవరి 2023

ప్రగతి స్టేడియంలో అలరిస్తున్న సురభి నాటకాలు

నవతెలంగాణ-నస్పూర్

గత రెండు రోజుల నుండి శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో సురభి నాటకోత్సవాలు అందరినీ అలరిస్తున్నాయి. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి సహకారంతో ప్రగతి స్టేడియంలో శ్రీ సాయి సంతోషి నాట్యమండలి నాటకాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. ఈ నాటకాలు గురువారం జీఎం చేతుల మీదుగా ప్రారంభించారు. వీటిని సోమవారం వరకు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్ సురభి ప్రసాదరావు తెలిపారు. ఆదివారం బాలనాగమ్మ, సోమవారం మాయాబజార్ నాటకాలు సాయంత్రం 6.30గంటల నుండి 9 గంటల వరకు ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ఏరియా పరిసర గ్రామ ప్రజలు, కార్మికులు, వ్యాపారులు, కవులు, కళాకారులు, కళాపోషకులు నాటకాలను వీక్షించి, ఆనందించి వారిని ఆశీర్వదించాలని కోరారు.

యువతకు వాలీబాల్ కిట్ల అందజేత

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని తిమ్మాపూర్ గ్రామ యువకులకు స్నేహక్రేజీ యూత్ ఆధ్వర్యంలో శనివారం వాలీబాల్ కిట్టు అందించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు రేగుంట ప్రదీప్ మాట్లాడుతూ క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసికోల్లాసన్ని కలిగిస్తాయన్నారు. క్రీడలు ముఖ్యంగా పోలీసు, ఉద్యోగాలకు వెళ్లే వారికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. త్వరలో క్రేజీ యూత్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలను నిర్వహిస్తామన్నారు. అందుకు యువత సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వంశీ, రవి, శాంతయ్య, శ్రీనివాస్, మల్లేష్ పాల్గొన్నారు.

సందిగ్ధంలో అన్నదాతలు..!

అన్నదాతల్లో పత్తిని అమ్మాలా..వద్దా అనే సందిగ్ధం నెలకొంది. ధర పెరుగుతుందనే ఆశతో రోజుల తరబడి పత్తిని ఇంట్లోనే నిల్వ చేసుకుంటున్నారు. వాణిజ్య కొనుగోళ్లలో సీసీఐ ఉందనే మాటే గానీ రైతులకు ఎలాంటి ఉపయోగం లేని పరిస్థితి ఉంది. మార్కెట్‌లో ప్రయివేటు వ్యాపారుల కంటే సీసీఐ తక్కువ ధర నిర్ణయిస్తూ రైతుల ఆశలను వమ్ము చేస్తోంది. పక్కనున్న మహారాష్ట్రలో ప్రస్తుతం కంటే ఎక్కువ ధరతో పత్తి కొనుగోలు చేసిన సీసీఐ తెలంగాణలో మాత్రం అక్కడి ధరను చెల్లించేందుకు ముందుకు రావడం లేదనే విమర్శలున్నాయి. దిగుబడి రాక..మార్కెట్‌లో ధర లేక అన్నదాతలు గోస పడుతున్నారు. వీరికి అండగా నిలిచేందుకు సీపీఐ(ఎం)తో పాటు వివిధ పార్టీలు, సంఘాలతో కూడిన అఖిలపక్షం సైతం వివిధ సందర్భాల్లో నిరసనలు తెలిపాయి. అయినప్పటికీ ఇటు అధికారులు, అటు వ్యాపారుల్లో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. వారు నిర్ణయించిన ధరకే కొనుగోలు చేసేలా గత్యంతరం లేని పరిస్థితి కల్పిస్తున్నట్లు విమర్శలున్నాయి.

-ఇంట్లోనే రోజుల తరబడి పత్తి నిల్వలు -ధర పెరుగుదలపై భారీగా ఆశలు
-ప్రయివేటు కంటే తక్కువగానే నిర్ణయిస్తున్న సీసీఐ
-కేంద్రం వైఖరిపై మండిపడుతున్న అఖిలపక్షం



నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఈ ఏడాది పత్తి రైతుల గోస వర్ణనాతీతంగా మారింది. అధిక వర్షాలతో పంటలు నష్టపోయి దిగుబడి తీవ్రంగా తగ్గిపోయి ఇబ్బందుల్లో ఉన్న అన్నదాతలకు ఎవరీ అండ లభించడం లేదు. మార్కెట్‌లో ధర లేకపోవడంతో నెలల తరబడిని పత్తిని ఇంట్లోనే నిల్వ చేసుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు రూ.6380 ఉండగా ప్రయివేటు వ్యాపారులు సుమారు రూ.8100 వరకు చెల్లిస్తున్నారు. ప్రస్తుతం పంట దిగుబడి తగ్గిపోవడంతో ఇంత తక్కువ ధరకు రైతులు పత్తిని అమ్ముకునేందుకు ఇష్టపడటం లేదు. భారత పత్తి సంస్థ(సీసీఐ) వాణిజ్యపరంగా కొనుగోళు చేయాలని డిమాండ్లు వెల్లువెత్తడంతో సదరు సంస్థ అయిదేండ్ల విరామం అనంతరం రంగంలోకి దిగింది. గతంలో 2017లో వాణిజ్య పరంగా కొనుగోళ్లు చేపట్టిన సీసీఐ తాజాగా ఈ ఏడాది సైతం రంగంలోకి దిగింది. కానీ రైతులకు నయాపైసా ప్రయోజనం లేకుండా పోయింది. రోజువారీగా మార్కెట్‌లో ప్రయివేటు వ్యాపారుల కంటే తక్కువగానే ధర నిర్ణయిస్తుండటంతో రైతులెవరూ సీసీఐకి పత్తిని విక్రయించడం లేదు. ఫలితంగా సదరు ప్రభుత్వరంగ సంస్థ కనీసం కిలో పత్తిని కూడా కొనుగోలు చేయలేదు. దీంతో రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కేంద్రప్రభుత్వ ఆధీనంలో ఉన్న సీసీఐ వైఖరి పట్ల అఖిలపక్ష పార్టీలు మండిపడుతున్నాయి.

అయోమయంలో అన్నదాతలు..!

పత్తి సీజన్ గడిచిపోతుండటం..పత్తి పంట అంతా ఇంట్లోనే నిల్వ ఉండటంతో రైతులు ఆపసోపాలు పడుతున్నారు. ఇప్పుడు మార్కెట్‌కు తీసుకెళ్లి విక్రయిస్తే నష్టపోతామనే ఉద్దేశంతో ఇంట్లోనే నిల్వ చేసుకుంటున్నారు. గతేడాది సీజన్ చివరలో పత్తి ధర రూ.10వేల వరకు పెరగడంతో ఈ ఏడాది సైతం అదే పరిస్థితి వస్తుందని రైతులు ఆశతో ఉన్నారు. సుమారు రెండు నెలల పాటు పండిన పత్తినంతా పోగు చేసి కాపాడుకుంటూ వస్తున్నారు. ఏ రోజుకైనా ధర పెరుగుతుందనే ఆశతో ఉన్నారు. కానీ మార్కెట్‌లో మాత్రం ధర పెరగకపోవడం అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. మరోపక్క ప్రయివేటు వ్యాపారుల కంటే సీసీఐ తక్కువగా ధర నిర్ణయిస్తుండటంతో పరోక్షంగా ప్రయివేటు వారికే లాభం జరుగుతుందనే ఆరోపణలున్నాయి.వాణిజ్యరంగంలోకి దిగిన నాటి నుంచి సీసీఐ ప్రయివేటు కంటే తక్కువగానే చెల్లించడంతో ఇదే అదనుగా ప్రయివేటు వ్యాపారులు సైతం మరింత తగ్గిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. సీసీఐ కనుక ప్రయివేటు వారి కంటే అధికంగా చెల్లిస్తే వీరు కూడా పెంచేందుకు ఆస్కారం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కానీ ప్రభుత్వ రంగ సంస్థ ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు.

క్వింటాల్‌కు రూ.10వేలు చెల్లించాలి

బండి దత్తాత్రి, అఖిలపక్ష రైతు సంఘం నాయకుడు



మార్కెట్‌లో సరైన ధర లేకపోవడంతోనే రైతులు పత్తిని ఇంట్లోనే నిల్వ చేసుకుంటున్నారు. సీసీఐ ప్రయివేటు కంటే తక్కువగా ధర నిర్ణయిస్తోంది. దీంతో రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదు. సీసీఐ వెంటనే క్వింటాల్‌కు కనీసం రూ.10వేల వరకు చెల్లించి కొనుగోలు చేయాలి. అప్పుడే ప్రయివేటులో కూడా ఎక్కువ ధర వచ్చేందుకు ఆస్కారం ఉంటుంది. రైతులకు లాభం జరుగుతుంది.

రెండో పంట చివరి ఆయకట్టుకు నీరందించాలి

నవతెలంగాణ-దండేపల్లి



గూడెం ఎత్తిపోతల పథకం ప్రారంభించినప్పటి నుంచి రైతులకు ఇబ్బందులు తప్పడం లేదని ప్రారంభించిన ప్రతిసారి పైప్ లైన్లు పగిలిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారని తెలంగాణ జలసాధన సమితి అధ్యక్షులు నైనాల గోవర్ధన్ విమర్శించారు. శనివారం గూడెం ఎత్తిపోతల పథకం పైప్ లైన్ లీకేజీని ఆయన పరిశీలించి మాట్లాడారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులో పూర్తిస్థాయిలో నీటి మట్టం ఉన్నందున కడెం నుండి హాజీపూర్ వరకు 42వ డిస్ట్రిబ్యూటరీ వరకు వేసవి పంట పూర్తయ్యే వరకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీరందించాలని డిమాండ్ చేశారు. దండేపల్లి, లక్సెట్టిపేట, హాజీపూర్ మండలాలకు చెందిన 35 వేల ఎకరాల పంట పొలాలు సాగవుతున్నాయని ప్రతి ఏటా సాగు నీరు అందించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎత్తిపోతల పథకం ప్రారంభించిన ప్రతిసారి రెండు లేదా మూడుసార్లు పైప్ లైన్ లీకేజీలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో పంట సాగు ప్రశ్నార్థకంగా మారుతుందని వాపోయారు. గూడెం ఎత్తిపోతల పథకం ప్రారంభించినప్పటి నుండి ఆటంకాలు ఎదురవుతున్నాయని గుత్తేదారులపై చర్యలు ఎందుకు తీసుకోరని ప్రశ్నించారు. మూడు మండలాల పంట పొలాలకు నీరందించాలని యుద్ధ ప్రాతిపదికన గూడెం లిఫ్టు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జలసాధన సమితి నాయకులు చిన్నయ్య, పిట్టల తిరుపతి, కిరణ్, బుచ్చిరెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా గోదా రంగనాథ కళ్యాణం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో శనివారం ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, మహిళా సంఘం ఆధ్వర్యంలో శ్రీ గోదాదేవి రంగనాయకుల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం చేపట్టారు. ప్రతీ ఏడాది ఈ కళ్యాణం నిర్వహిస్తుంటామని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. కళ్యాణంలో కూర్చున్న దంపతులకు జ్ఞాపికలను అందించారు. ఈ కళ్యాణంలో సంఘం నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

ఆర్ఆర్ఓ కాలనీలో..

స్థానిక కాపువాడ ఆర్ఆర్ఓ కాలనీలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం గోదా రంగనాయక స్వాముల కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతీ ఏటా భోగి పండుగ రోజు ఈ కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. వేద బ్రాహ్మణులు నరహరిశర్మ మంత్రోచ్ఛారణల మధ్య కళ్యాణం నిర్వహించారు. అనంతరం మార్వాడి సమాజ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈజ్‌గాం శివమల్లన్న స్వామి ఆలయ చైర్మన్ ఇందారపు మురళీధర్‌రావు, వార్డు కౌన్సిలర్ పిర్సింగుల జయచందర్ పాల్గొన్నారు.



కాగజ్‌నగర్‌లో..



జైపూర్‌లో..

జైపూర్ : షెట్‌పల్లి గ్రామంలో గల రామాలయంలో శనివారం గోదా రంఘనాయకులు కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరుపుకున్నారు. ఆలయ అర్చకులు అల్లాడి గోపి కృష్ణ ఆధ్వర్యంలో ఇందారం గ్రామానికి చెందిన పురోహితులు కనగర్తి మదుసుధనాచారి గోదా రంఘనాయకులు కళ్యాణోత్సవం నిర్వహించారు. మకర సంక్రాంతికి ముందు రోజు భోగి పండుగను పురస్కరించుకుని గత నాల్గు సంవత్సరాలుగా గోదా కళ్యాణోత్సవాన్ని ఆనవాయితిగా నిర్వహించారు. గ్రామ పంచాయతి సర్పంచ్ మేడి రవి ఆధ్వర్యంలో కళ్యాణోత్సవానికి ఏర్పాట్లు చేయగా సర్పంచ్ దంపతులు మేడి రవి వరలక్ష్మి, జడ్పీటీసీ మేడి సునిత తిరుపతి దేవాతామూర్తులకు పట్టు వస్త్రాలు సమర్పించడంతో పాటు తలంబ్రాలు సమకూర్చారు. స్థానిక ఎంపీటీసీ బోయిని స్వాతి సంపత్‌తో పాటు షెట్‌పల్లి, బెజ్జాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి దేవతామూర్తులను దర్శించుకున్నారు. కాగా మండల పరిధిలో మకర సంక్రాంతి పండుగ సందడి కన్పిస్తోంది.

భీమారం : మండల కేంద్రంలో గల శ్రీకోదండ రామాలయంలో శనివారం భక్తి శ్రద్దల మధ్య గోదా రంఘనాయకుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆలయ అర్చకులు కన్నయ్య, ప్రవీణ్‌లు గోదా రంగనాయకుల కల్యాణం జరిపించారు. భీమారం గ్రామంలో గల కోదండ రామాలయంలో 1986 నుంచి గోదా రంఘనాయకుల కల్యాణ మహోత్సవం ప్రతి యేడు అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకుంటున్నట్లుగా ఆలయ అర్చకులు కన్నయ్య తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు స్థానికులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. భోగి పండుగను పురస్కరించుకొని ఆలయ కమిటి అధ్యక్షుడు చేకూర్తి సత్యనారాయరెడ్డి ఆధ్వర్యంలో గోదాదేవి కల్యాణంతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అదేవిధంగా వివిధ గ్రామాల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా ఇంటి ముంగిల్లలో రంగవల్లిల సందడి నెలకొంది. పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో పిల్లలు మైదాన ప్రాంతాల్లో గాలిపటాలను ఎగురవేశారు.

రాజురాను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలములోని రాజుర గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఆ గ్రామస్తులు శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రాజుర గ్రామం ప్రస్తుతం మండలంలోని మోతుగుడా గ్రామ పంచాయతీలో కొనసాగుతున్నదని, గ్రామ పంచాయతీకి దాదాపు 12 కిలోమీటర్ల దూరం ఉందని తెలిపారు. దీంతో పారిశుధ్య పనులు, ఇతర ఆర్థిక ఫలాలు సరైన సమయంలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఆనంతరం జడ్పీ చైర్మన్ కోవ లక్ష్మిని మర్యాద పూర్వకంగా కలసి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు బొట్టుపల్లి గోపాల్, లోనారే పాండు, కురట్కర్ గుణవంత్‌రావు, జిమ్మజి, రమేష్, పాలే సంతోష్, బొత్తుపల్లి అశోక్, సాయి కృష్ణ, లోనారే కిరణ్ , కిర్మరే శ్రీకాంత్, నరేష్, దత్తు, ఈశ్వర్, మోహన్ పాల్గొన్నారు.

కవ్వాల్ టైగర్ జోన్లో జిల్లా జడ్జిల పర్యటన



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని కవ్వాల్ టైగర్ జోన్‌లో శనివారం మంచిర్యాల జిల్లా జడ్జిలు పర్యటించారు. తెల్లవారుజామున మంచిర్యాల జిల్లా ప్రధాన జుడీషియల్ జడ్జి మహతి వైశ్నవి, మొదటి అధనపు సివిల్ జడ్జి ఉపనిశద్వని వారి కుటుంబ సభ్యులతో కలిసి అడవిలోని బైసన్ కుంట, గొందుగుడ వాచ్ టవర్లను తిలకించారు. అడవిలో కనిపించే అడవి జంతువులు పక్షులు ఆహ్లాదకరమైన వాతావరణము చూసి ఆనందం వ్యక్తం చేశారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా టైగర్ జోన్ను తీర్చిదిద్దిన అటవీ అధికారులను అభినందించారు. ఏర్పాట్లు బాగున్నాయన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అటవీ శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

సంస్కృతికి ప్రతీక సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-జన్నారం

తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి సంబరాలను జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ అన్నారు. శనివారం మధ్యాహ్నం మండలంలోని లిటిల్ హన్స్ పాఠశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు సంక్రాంతి సంబరాల వేషధారణలో అలరించారు. ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ ఉన్నారు.

నేడు పతంగుల పండుగ

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్ వెల్ఫేర్ సెంటర్ మైదానంలో ఆదివారం పతంగుల పండుగ నిర్వహించనున్నట్లు ప్రజాబంధు ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు తెలిపారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమానికి యువత హాజరు కావాలని, అనంతరం బహుమతుల ప్రధానం ఉంటుందని ఆయన వివరించారు.

17న న్యాక్ సమావేశం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీలో డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరంలో ప్రవేశం పొందిన రెగ్యులర్ విద్యార్థులతో పాటు పూర్వ విద్యార్థులు ఈ నెల 17న ఎస్‌కెఈ డిగ్రీ కళాశాలలో నిర్వహించే న్యాక్ (నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్) సమావేశానికి హాజరు కావాలని కళాశాల కోఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓపెన్ యూనివర్శిటీ అధికారుల ఆదేశాల మేరకు నిర్వహించే ఈ సమావేశం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమవుతుందని, పూర్తి వివరాలకు 9866398678లో సంప్రదించాలని సూచించారు.

మహాసభలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-జన్నారం

ఫిబ్రవరి 11,12 తేదీలలో ఉట్నూరులో నిర్వహించే ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంస్థ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో మహాసభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల పక్షాన నిరంతరం పోరాడే విద్యార్థి సంస్థ ప్రజా తంత్ర విద్యార్థి సంస్థ అని అన్నారు. విద్యార్థుల కోసం డీఎస్ఓ రాజీ లేని పోరాటాలను చేస్తుందని, అందరూ ఆధరించాలని కోరారు. విద్యార్థులని సంఘటితం చేయడంలో డీఎస్ఓ ముందుంటుందని తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో ఉద్యమాల్ని నిర్వహించి విద్యార్థి ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయడానికి జిల్లా మహాసభలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ మహాసభల్లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ నాయకులు అరుణ్, మహేష్, వినయ్, రాకేష్, బొమ్మిడి అభినయ్, ఎల్లయ్య పాల్గొన్నారు.

వివేకానంద విగ్రహ ప్రతిష్టాపనకు భూమిపూజ

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్‌లో వివేకానంద విగ్రహ ప్రతిష్టాపనకు శనివారం భూమి పూజ నిర్వహించారు. రామకృష్ణ మఠంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు హాజరయ్యారు. ముందుగా హోమం, హారతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా హరీష్‌బాబు మాట్లాడుతూ యువత వివేకానందుని స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో రామకృష్ణ వివేకానంద సెంటర్ అధ్యక్షులు ఎస్‌కె మోదీ, మహేష్ సర్కార్, మాజీ కౌన్సిలర్ బాల్క శ్యాం, నాయకులు సంతోష్ ఠాకూర్, కౌశిక్ భట్టాచార్య పాల్గొన్నారు.

క్షణికావేశంలో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-సిర్పూర్(టి)

క్షణికావేశానికి గురై కుచాల శ్రీహరి(36) అనే వ్యక్తి ఇంటిలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వెంపల్లి గ్రామానికి చెందిన కుచాల శ్రీహరి శుక్రవారం రాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. గమనించిన కుటుంబసభ్యులు హుటాహుటిన కాగజ్‌నగర్ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే చనిపోయినట్లు తెలిపారు. మృతుడి భార్య సుమలత గత వారం రోజుల క్రితం మంథనిలోని తమ బంధువుల ఇంటికి వెళ్లిందని, సంక్రాంతి పండుగ నిమిత్తం ఇంటికి రావాలని ఫోన్‌లో తెలపగా మంథని నుండి వెంపల్లికి వస్తున్న క్రమంలో నస్‌పూర్ గ్రామంలో మరో బంధువు ఇంటికి వెళ్లినట్టు, తిరిగి ఉదయం ఫోన్ చేయగా భార్య ఇంటికి రానని చెప్పగా తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి యశోద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్టు ఎస్సై తెలిపారు.

ఉరి వేసుకొని వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-నస్పూర్

ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఫ్లడ్ కాలనీలో చోటుచేసుకుంది. సీసీసీ నస్పూర్ ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నస్పూర్ ఫ్లడ్ కాలనీకి చెందిన సాయి వినూత్న(22) దేవాపూర్‌కి చెందిన సాయితో మూడు సంవత్సరాల క్రితం వివాహం కాగా గత కొంత కాలంగా భార్యాభర్తల మధ్య మనస్పర్థలు వచ్చి నవంబర్‌లో విడాకులకు కోర్టు ద్వారా అప్పీల్ చేసుకున్నారని పేర్కొన్నారు. సాయి వినూత్న ముభావంగా ఉంటూ మానసికంగా సరిగ్గా ఉండటంలేదని కుటుంబ సభ్యులు నచ్చజెప్పారు. శనివారం తన బెడ్ రూంలో ఫ్యాన్‌కి చీరతో ఉరి వేసుకోగా కుటుంబ సభ్యులు గమనించి తలుపు పగలగొట్టి కొన ఊపిరితో ఉన్న సాయి వినూత్నను మంచిర్యాల లోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినదని వైద్యులు ధ్రువీకరించారు. సీసీసీ నస్పూర్ తహసీల్దార్ పంచనామ చేయగా, మతురాలి తండ్రి వినోద్ శర్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జీఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్

నవతెలంగాణ-రామకష్టాపూర్

పట్టణంలోని స్థానిక ఠాగూర్ స్టేడియంలో శనివారం మండల స్థాయి జూనియర్స్, సబ్ జూనియర్స్ కబడ్డీ టోర్నమెంట్ జీఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ వారు నిర్వహించారు. ఈ పోటీలలో 15 జట్లు పాల్గొనగా జూనియర్స్ విభాగంలో ఛత్రపతి శివాజీ టీమ్, సబ్ జూనియర్ విభాగాలంలో సోహల్ టీమ్ మొదటి బహుమతితో పాటు షీల్డ్స్ కూడా అందజేశారు. అనంతరం జిఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలందరికీ ఆహ్లాదకరమైన వాతావరణంలో వారిని ప్రోత్సహించాలని ముఖ్య ఉద్దేశంతో ఈ కబడ్డీ టోర్నమెంట్ ని నిర్వహించామని, పిల్లలు చదువుతోపాటు ఆటలలో రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో గాండ్ల సమ్మయ్య, గోపతి రాజయ్య, రఘునాథ రెడ్డి, మహంకాళి శ్రీనివాస్, పల్లె రాజు, బూడిగే శ్రీనివాస్, పొన్నాల సాగర్, బద్రి సతీష్, రమేష్, కిరణ్ కుమార్, ఉపాలపూ సురేష్, మేకల రమేష్, పీటీలు బెల్లం శ్రీనివాస్, నూనె శ్రీనివాస్, దుబ్బ శ్రీనివాస్, మొండ్యాల శ్రీనివాస్, కృష్ణ పాల్గొన్నారు.

విద్యుత్ యూనియన్ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-కాగజ్‌నగర్

ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (1104) పవర్ మెన్ డైరీని శనివారం సిర్పూరు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు నిరంతర విద్యుత్ అందించేలా సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు కె విలాస్‌కుమార్, సిహెచ్ రమేష్, పి వెంకటేష్, ఆర్ మురళీధర్, వి రమేష్, సిహెచ్ కృష్ణారెడ్డి, కె రాజేశం, ధర్మయ్య, శ్యాంబాబు, జి రమేష్‌బాబు, ముంజం శ్రీనివాస్ పాల్గొన్నారు,

యువత అన్ని రంగాల్లో రాణించాలి

నవతెలంగాణ-దండేపల్లి

యువత క్రీడలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని మంచిర్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు వేరబెల్లి రఘునాథరావు అన్నారు. శనివారం మండలంలోని మెదరిపేటలో స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వెరబెల్లి రఘునాథ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీజేవైఎం యువ మోర్చా నాయకులు జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రఘునాథరావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడారు. స్వామి వివేకానంద స్ఫూర్తిగా యువత ముందుకు సాగాలని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన యువతను కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గోపతి రాజయ్య నాయకులు తాళ్లపల్లి వంశీకృష్ణ, పురుషోత్తం, రజినిస్ జైన్, గాదె శ్రీనివాస్, గుండ ప్రభాకర్, బందెల రవి గౌడ్, తోడేటి హరికృష్ణ, చీపిరిశెట్టి శ్రీనివాస్, బోర్లకుంట వెంకటేష్, మల్లేష్ పాల్గొన్నారు.

ఘనంగా నామంతర్ దివస్

నవతెలంగాణ-వాంకిడి

మండలకేంద్రంలో యశ్వంత్ బుద్ధవిహార్‌లో శనివారం 29వ నామంతర్ దివస్‌ను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మౌల్కార్ మాట్లాడుతూ మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో మరత్వాడ విశ్వవిద్యాలయానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు ప్రకటించిన రోజని గుర్తుచేశారు. 1954 నుండి విద్యాపీఠం కోసం జరిగిన పోరాటంలో 27 మంది విద్యార్థులు మృతి చెందారని, దాదాపుగా 40 ఏండ్ల పాటు పోరాటం చేయడం జరిగిందని, ఇందులో 27 మంది చనిపోగా గౌతమ్ వాగ్మారె పెట్రోల్ పోసుకొని మరణించడంతో 1994 జనవరి 14న అప్పటి ముఖ్యమంత్రి శరద్‌పవార్ ఔరంగబాద్ విద్యాపీఠానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు ప్రకటించారని తెలిపారు. కార్యక్రమంలో బౌద్ధ మహాసభ అధ్యక్షుడు జయరాం ఉప్రె, విజయ్, శ్యాంరావు, అంబేద్కర్ సంఘం నాయకులు రోశన్, విలాస్, చింటు, విఠల్, ప్రకాష్, రమేష్, రాకేష్, నాక్‌సేల్ పాల్గొన్నారు.

ఆలయ కమిటీకి రూ.30 వేల విరాళం

నవతెలంగాణ-నస్పూర్

మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర ఆలయ కమిటీకి డీసీసీ అధ్యక్షురాలు సురేఖ ప్రేమ్‌సాగర్‌రావు రూ.30 వేలు విరాళం అందజేశారు. శనివారం ఆలయంలో నిర్వహించిన గోదా రంగనాయకుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం 10వ వార్డు ఓమాక్స్ కాలనీలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు.

30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-హాజీపూర్



మండల కేంద్రంలోని నబ్బెపల్లి శ్రీనివాస్ లక్ష్మీ రైస్ మిల్లులో పేదలకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసే రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వచేసినట్టు సమాచారం తెలిసిన తహసీల్దార్ రాజలింగం అక్రమ పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. రెవెన్యూ అధికారులు, పోలీసులు సంయుక్తంగా సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని జిల్లా కేంద్రంలోని సివిల్ సప్లై గోదాంకు తరలించారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్
2
ఆదివారం 15 జనవరి 2023

పాదయాత్రను విజయవంతం చేయండి

నవతెలంగాణ-తలమడుగు

పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కళ్యాణం రాజేశ్వర్ అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని మండలంలోని భరంపూర్ గ్రామంలో నిర్వహించారు. టీపీసీసీ పిలుపు మేరకు 26జనవరి 2023 నుంచి గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించనున్నట్టు ఆయన తెలిపారు. మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బాబన్న, ప్రకాష్‌రావు, ప్రతాప్, రమేష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

ఆదివాసులకు దుప్పట్ల పంపిణీ

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని ఇప్ప చెల్మ ఆదివాసీ గ్రామంలో శనివారం టీమ్ జనని ఆధ్వర్యంలో ఆదివాసీలకు దుపట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఈ దుప్పట్ల పంపిణీ చేశారు. పతి ఒక్కరూ ఉన్నత చదువులను కొనసాగిస్తే ప్రభుత్వ ఉద్యోగాలను సాధించవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ గూడెంలో పచ్చదనం పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మెన్ దశరత్ రాజేశ్వర్, జనని టీమ్ తోట సుమిత్, వెంకట్ మహేంద్ర, నారాయణ, దశరత్, నిఖిల్, రంజిత్‌రావు, అంకుష్‌రావులతో పాటు టీమ్ జనని సభ్యులు ఉన్నారు.

రాష్ట్ర మహాసభల్లో జిల్లా ప్రతినిధులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రంగారెడ్డి జిల్లాలోని ఓ ప్రయివేట్ కన్వెన్షన్ హాల్లో శనివారం రెండో రోజు జరిగిన టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలకు ఆదిలాబాద్ జిల్లా నుంచి జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని విద్యారంగంపై జరిగిన చర్చలు తీర్మాణాల్లో భాగస్వాములయ్యారు. ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి పలు సూచనలు చేశారు. ఈ మహాసభల్లో జిల్లా నుంచి ప్రతినిధులుగా ఎ.స్వామి, వి.అశోక్, ఎ.సురేఖ, టి.సూర్య కుమార్, కె.కిష్టన్న, బి.విఠల్ గౌడ్, ఎం.శ్యామ్ సుందర్, ఇ.శివన్న, కె.శంకర్, సిహెచ్ విఠల్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-ముథోల్

మండల కేంద్రంలోని కంటి దవాఖాన సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బైంసా పట్టణానికి చెందిన అబ్దుల్ రషీద్ బైంసా నుండి ద్విచక్ర వాహనంపై ముథోల్ వైపు వెళ్తుండగా బైంసా నుండి వెనకాల ముథోల్ వైపు ఆటో బయలుదేరింది. స్థానిక కంటిదావాఖాన సమీపంలో ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. రషీద్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇవ్వడంతో చికిత్స నిమిత్తం బైంసా ఆస్పత్రికి తరలించారు.

అడెల్లి మహాపోచమ్మ ఆలయంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని అడెల్లి మహా పోచమ్మ ఆలయంలో శనివారం సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో ప్రతిభ కనబర్చిన వారికి ఆలయ చైర్మెన్ అయిటి చందు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి అఖిల, ద్వితీయ బహుమతి రాజేందర్, తృతీయ బహుమతి శైలు గెలుపొందారు. పోటీలో పాల్గొన్న వారందరికీ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటి ధర్మకర్త పురుషోత్తంరావు, దేవాలయ సీనియర్ అసిస్టెంట్ రమణారావు, రికార్డు అసిస్టెంట్ బుచ్చన్న, ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ, సేవాదారులు తుమ్మ సాయన్న, లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

పట్టణంలో నిషేధిత చైనా మాంజ సీజ్

- ముగ్గురిపై కేసు నమోదు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజను అక్రమంగా అమ్ముతూ పట్టుబడిన ముగ్గురిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు పట్టణ వన్ టౌన్ సీఐ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని అశోక్ రోడ్‌లో పలు షాపులలో తనిఖీలు నిర్వహించగా అనుమానంగా ఉన్న దుశాంత్, విజయ్, శ్రీనివాస్ షాపులలో నిషేధిత మాంజను సేకరించారు. అనంతరం మాంజను అటవీశాఖ అధికారులతో పరిశీలించగా నిషేధిత మాంజ అని రుజువైంది. దీంతో వారి ముగ్గురిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. దుశాంత్ దగ్గర రూ.2వేలు, విజయ్ దగ్గర రూ.4వేల 800, శ్రీనివాస్ దగ్గర రూ.12వేల 400 మొత్తం ముగ్గురు దగ్గర నుండి రూ.19వేల 200 విలువ గల నిషేధిత మాంజను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. పట్టణంలోని ఎవరైనా పర్యావరణానికి పక్షులకు వాహనదారులకు హాని కలిగించే నిషేధిత చైనా మాంజను అమ్మితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

నాగోబా జాతరకు ఆహ్వానం

నవతెలంగాణ- నార్నూర్

జనవరి 21వ తేదీన ఇంద్రవెల్లి మండలంలోని ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం కేస్లాపూర్ నాగోబా జాతర మహాపూజకు రావాలని చైర్మన్ జనార్ధన్ రాథోడ్‌ను మెస్రం వంశీయులు శనివారం ఉట్నూర్‌లోని తన నివాసంలో కలిసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా నాగోబా జాతర కరపత్రాలను విడుదల చేశారు. మహాపూజకు భక్తులందరూ తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉట్నూర్ ఎంపీపీ పంద్రా జైవంతరావ్, మెస్రం శేఖర్ బాబు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావ్, మెస్రం తుకారాం, ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం వెంకట్‌రావ్ పటేల్, మెస్రం నాగ్‌నాథ్, మెస్రం కోసు, మెస్రం మనోహర్ పాల్గొన్నారు.

బెట్టింగ్ నిర్వహిస్తున్న నిందితుల అరెస్ట్

నవతెలంగాణ-నిర్మల్

బెట్టింగ్ నిర్వహిస్తున్న నిందితులను అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ శ్రీనివాస్ శనివారం తెలిపారు. వివరాల ప్రకారం.. పట్టణంలోని సోమవార్‌పెట్ కాలనీకి చెందిన మహమ్మద్ అబ్దుల్ నోమన్ అలియాస్ రమీజ్ అనే వ్యక్తి గత కొంతకాలంగా గుట్టు చాటున బెట్టింగ్ నిర్వహిస్తున్నాడు. పక్క సమాచారంతో పట్టణ పోలీసులు సోదా నిర్వహించి అతనిని పట్టుకున్నారు. అతనివద్ద అతని బ్యాంకు ఎకౌంటు ఫోన్‌ని స్వాధీన పరుచుకున్నారు. అతనిని విచారించగా పలు విషయాలు బయటపడినట్టు తెలిపాలరు. గత కొంతకాలంగా నిర్మల్ పట్టణంలో ఆన్‌లైన్ ద్వారా సల్మాన్, భైంసాకి చెందిన దత్తు, అనీస్, ఇర్ఫాన్‌ల సహకారంతో క్రికెట్, ఇతర ఆటల పైన బెట్టింగ్ నిర్వహిస్తున్నారని, ఇలా పలువురి వద్ద లక్షలలో బెట్టింగ్ నిర్వహించారని వెల్లడించారు. మహమ్మద్ అబ్దుల్ నోమన్ అలియాస్ రమీజ్, సల్మాన్ దత్తు, అనీస్, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు. ఏ విధమైన బెట్టింగాని, జూదం గాని నిర్వహించిన ఆడినట్లు తెలిసిన వారి పైన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, వారిపైన పీడీ యాక్ట్ నమోదు చేస్తామని వెల్లడించారు.

కవితలు ఆహ్వానం

నవతెలంగాణ-ముథోల్

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కవితలను ఆహ్వానిస్తున్నట్లు శ్రీహంసవాహిని సాహిత్య పీఠం అధ్యక్ష, కార్యదర్శులు జాదవ్ పుండలిక్ రావు పాటిల్, పీసర శ్రీనివాస్‌గౌడ్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల కవులు ఈనెల 15వ తేదీ సాయంత్రం 6 గంటలలోపు కవితను పంపాలని తెలిపారు. చిరుధాన్యాలు, సిరి ధాన్యాలు అనే అంశంపైన 12 పంక్తులకు మించకుండా కవిత పంపాలని వారు తెలిపారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9441333315 సంప్రదించాలని తెలిపారు.

ఘనంగా భోగిపండుగ

నవతెలంగాణ-ముథోల్

మండలంలోని ఆయా గ్రామాలలో శనివారం భోగి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ఇంటి ముందు రంగురంగుల ముగ్గులని వేసి సంక్రాంతి శుభాకాంక్షలు రాశారు. పిల్లలు, పెద్దలు, గాలిపటాలను ఎగురవేశారు. చిన్న పిల్లలకు పెద్దలు భోగి పళ్లను పోసి ఆశీర్వదించారు. ప్రతి ఇంటిలో పిండి వంటలు చేస్తు ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకున్నారు.

ప్రమాదాలకు నిలయంగా రహదారి

- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- బయాందోళనలో వాహనదారులు



నవతెలంగాణ-కుభీర్

ప్రభుత్వం వేసిన బీటీ రోడ్లు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. కాంట్రాక్టర్ రోడ్డు వేసి వాటి ఐదు సంవత్సరాల నిర్వాహణను మర్చిపోతున్నారు. వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు రోడ్లు కోతకు గురయ్యాయి. వర్షాకాలం గడిచి, సీతాకాలం పూర్తి కావాల్సివస్తున్నా వాటికి మరమ్మతులు చేపట్టాల్సినప్పటికి, అధికారుల అలసత్వంతో అవి మరమ్మతులకు నోచుకోవడంలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను గుర్తించి వాటికి మరమ్మతు చేయాల్సినప్పటికి అధికారుల పర్యావేక్షణ లేక పోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దెబ్బ తింటున్న వాటిని గుర్తించినప్పటికీ అవి మరమ్మత్తులకు నోచుకోవడం లేదు. అధికారుల నిర్లక్ష్యాని నిదర్శమని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండల కేంద్రం నుంచి పార్డి(బి) గ్రామానికి వెళ్లే రహదారి ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన కింద రూ.194.57 లక్షలతో నిర్మించిన రహదారి మార్గ మధ్యలో పార్డి(బి) శివారు ప్రాంతాల్లో వర్ష కాలంలో కురిసిన బారీ వర్షాలకు రోడ్డు పూర్తిగా కొట్టుకపోయింది. దీంతో రోడ్డు కొంత భాగం వర్షపు నీటి ఉధృతికి రోడ్డు కోత గురైంది. దీంతో మండల కేంద్రానికి వెళ్లే మర్లగొండ, విరేగం, హల్ద, రంగశీవిని, చాతతో పాటు వివిధ గ్రామాల నుంచి నిత్యం వందల సంఖ్యలో వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో కుభీర్, పార్డి(బి) గ్రామ సమీపంలో ఉన్న వంతెన వద్ద వర్ష కాలంలో అతి భారీగా కురిసిన వర్షాలకు రోడ్డు పూర్తిగా చెడిపోయి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఆ రహదారి గుండా వెళ్లే ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. ఎప్పుడు ఎ ప్రమాదం జరుగుతుందోనని భయబ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, కాంట్రాక్టర్ స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని మండల వాసులు కోరుతున్నారు.

పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

మండలంలోని బీటీ రోడ్లు దెబ్బతిన్నాయి అక్కడక్కడ గుంతలు పడటంతో పాటు రోడ్లు కోతకు గురయ్యాయి. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపట్టాల్సి ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో అవి మరమ్మతులకు నోచుకోవడం లేదు. సంబంధిత కాంట్రాక్టర్ పట్టించుకోక పోవడంతో అవి మరింత దారుణంగా తయారయ్యాయి.

మూలమలుపు వద్ద పొదలు తొలగించాలి

పార్డి(బి) కుభీర్ మార్గంలో చాలా చోట్ల మూలమలుపు వద్ద పొదలు ఉండటంతో అటువైపు నుంచి వస్తున్న వాహనాలు కనబడకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయి. వెంటనే మూలమలుపుల వద్ద ఉన్న చెట్లపొదలను తోలగించాలి. అధికారులు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి.

దాసు పార్డీ(బి) గ్రామస్తుడు

ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది

కుభీర్ పార్డి(బి) రోడ్డు వర్షాకాలం కురిసిన వర్షాలకు కోతకు గురయ్యింది. అటుగా ప్రయాణించే ప్రయాణికులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనలో ప్రజలు ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. నెలలు గడుస్తున్నా అధికారులు, కాంట్రాక్టర్ పట్టించుకోక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నా.

కైలాష్ పార్డి(బి) గ్రామస్తుడు

క్రీడల్లో గెలుపోటములు సహజం

నవతెలంగాణ-సారంగాపూర్

క్రీడల్లో గెలుపొటములు సహజమని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బండరేవు తండాలోని నాను మహారాజ్ జాతరను దర్శించి, కబడి పోటీలను ప్రారంభించి తిలకించారు. అనంతరం మంత్రి ఐకేరెడ్డి మాట్లాడుతూ నాను మహారాజ్ జగదాంబ మందిరానికి రూ.28 లక్షలు మంజూరు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వివిధ క్రీడలు నిర్వహించడం ఆనవాయితీగా నిర్వహించడం అనందనీయమని అన్నారు. అనంతరం గెలుపొందిన జట్లకు స్వంతగా బహుమతులను అందజేశారు. క్రీడలతో మానసిక ప్రశాంతతో పాటు స్నేహ సంబంధాలు మెరుగు పడుతాయాని అన్నారు. యువకులు ప్రతి ఒక్కరూ ఏదో ఒక ఆటలో పాల్గొనాలని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా అధ్యక్షుడు వెంకట్ రాంరెడ్డి, ఎంపీపీ మహిపాల్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ ఐర నారాయణరెడ్డి, అడెల్లి పోచమ్మ చెర్మెన్ ఆయిటి చందు, ఏఎంసీ చైర్మెన్ ఆశ్రిత, శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మెన్ దత్తురాం, బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ మాధవ్‌రావు, ఆయా గ్రామాల



సర్పంచులు ఎంపీటీసీలు క్రీడాకారులు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా నాగోబా రోడ్డు పనులు



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలోని కేస్లాపూర్‌లోని నాగోబా జాతరలో చేపట్టిన మట్టిరోడ్డు పనులో నాణ్యత లోపిస్తోంది. గత నెల 30న జరిగిన ఐటీడీఏ పీఓ అధ్యక్షతన అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం జరిగింది. మెస్రం వంశీయుల విన్నపం మేర మెండాపల్లి రోడ్డునుంచి ఆలయం వరకు, మల్లాపూర్‌కు వెళ్లే బీటీ రోడ్డు రహదారి నుంచి పిట్టబొంగరంకు వెళ్లే రహదారి వరకు గ్రావెల్ రోడ్డును ప్రయాణికుల సౌకర్యం కోసం నిర్మించాలని కోరారు. అయితే మెండాపల్లి రహదారి నుంచి ఆలయం వరకు వెళ్లే రహదారికి గుత్తే దార్లు చాలచాలని మొరం వేసి చేతులు దులుపుకున్నారు. పెద్ద పెద్ద బండరాళ్లతో కూడిన పైపై పూత మొరం వేశారు. తూ.. తూ.. మంత్రంగా వేసిన మొరంకు సంభందిత ఇంజనీరింగ్ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయడంలేదని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. దీంతో గతంలో వేసిన పాత గ్రావెల్ రోడ్డు బాగుండేదని మెండాపల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం వంద మీటర్ల గ్రావెల్ రోడ్డు కోసం ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఇద్దరు గుత్తేదారులకు పనులు ఇవ్వడం ఎంత వరకు సమంజసమని అన్నారు. ఇప్పటికైనా సంభందిత ఉన్నతాధికారులు ఈ రోడ్డు నాణ్యతపై దృష్టి సారించాలని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. ఈ విషయంపై ఐటీడీఏ డీఈ శివకుమార్, పీఆర్ ఇంజనీర్ లింగన్నను ఫోన్‌లో సంప్రదించగా స్పందించలేదు.

21న నాగోబా మహాపూజ

నవతెలంగాణ-ఉట్నూర్

మెస్రం వంశస్తుల ఆరాధ్యదైవం నాగోబా మహపూజ ఈనెల 21న జరుగుతుందని ఐటీడీఏ పీఓ వరుణ్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఐటీడీఏ పీఓ క్యాంపు కార్యాలయంలో నాగోబా జాతరకు సంబంధించిన పోస్టర్లను ఎంపీపీ పంద్రా జైవంత్‌రావ్, మెస్రం వంశీయులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ కేస్లాపూర్‌లో కొలువుదీరిన నాగోబా జాతరను ఐటీడీఏ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగు ఏర్పాట్లు చేస్తున్నమని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మెన్ మెస్రం తుకారం, వంశీ పటేల్ మెస్రం వెంకట్‌రావ్ మాట్లాడుతూ నాగోబా జాతరకు అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. ఈనెల 21తో మహపూజతో ప్రారంభమై వారం రోజుల పాటుగా జాతర సాగుతుందన్నారు. 24న జాతరలో నాగోబా దర్బార్ నిర్వహించడం



జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెస్రం వంశ పెద్దలు కోసు, మనోహర్, దేవ్‌రావ్, నాగ్‌నాథ్, శేఖర్ బాబు, శేషు నారాయణ, బాదు ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి : డీటీఎఫ్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శామ్యూల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని డైట్ కళాశాలలో డీటీఎఫ్ జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మేరకు పలు అంశాలను చర్చిస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం డీటీఎఫ్ సంఘం చేపట్టబోయే భవిషత్ కార్యాచరణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడిపై భజరంగ్ దళ్ కార్యకర్తలు చేసిన దౌర్జన్యం సరైనది కాదన్నారు. విద్యారంగంలో ఉన్న ఖాళీలను డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలన్నారు. 317 జీఓ ద్వారా బదిలీ అయిన



ఉపాధ్యాయులను స్థానికత ఆధారంగా వారి స్వంత జిల్లాలకు బదిలీ చేయాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల అప్పీల్స్‌లను పరిగణనలోకి తీసుకొని బదిలీలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన వృకోధర్, రాష్ట్ర కౌన్సిలర్ సుధాకర్, నాగేందర్, ఉదారి నారాయణ, ప్రేమ్‌సింగ్, దిలీప్, కోసురావు, గౌసుద్దీన్ పాల్గొన్నారు.

మంత్రికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మెన్



నవతెలంగాణ-నిర్మల్

జిల్లా కేంద్రంలోని శాస్త్రినగర్ మంత్రి క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ శనివారం మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందచేసి భోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. చైర్మెన్ వెంట ఎంపీపీ కోరిపెల్లి రామేశ్వర్ రెడ్డి, దేవరకోట ఆలయ చైర్మెన్ లింగంపల్లి లక్ష్మీ నారాయణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మారుగొండ రాము, కౌన్సిలర్స్ పూదరి రాజేశ్వర్, ఎస్పీ రాజు ఉన్నారు.

మొదటి విజేత పవర్‌హిటర్



నవతెలంగాణ-పెంబి

మండల కేంద్రంలో గత నాలుగు రోజుల నుండి కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్ శనివారం ఫైనల్స్ కొనసాగిన మ్యాచ్‌లో పవర్ హిటర్, ర్యాంబో వారియార్స్‌తో తలపడగా అందులో పవర్ హిటర్ విజేతగా నిలిచి మొదటి బహుమతి దక్కించుకుంది. రెండో బహుమతి ర్యాంబో వారియార్స్ దక్కించుకున్నారు. ఈ బహుమతులను గజిటెడ్ ఉద్యోగుల సంఘం నాయకులు శ్యాం నాయక్ బహుమతులను ప్రదానం చేశారు. మొదటి విజేతగా నిలిచిన పవర్‌హిటర్ జట్టుకు రూ.20వేలను అందజేశారు. రెండో బహుమతి ర్యాంబో వారియార్స్‌కు రూ.పదివేలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు అట అడటం వలన మానసికంగా ఉత్సాహంతో ఉంటారని అన్నారు. క్రీడాకారులు మత్తు పానియాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుప్పాల శంకర్, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, ఎస్సై రజినీకాంత్, సర్పంచ్ సుధాకర్, సూర్యబాన్, వసంత్, మహేందర్, సురేష్, విలాస్, స్వప్నిల్ ఉపసర్పంచ్ బాలాజీ టీచర్, మతిన్ కోఆప్షన్ పాల్గొన్నారు.

మహాగావ్‌లో ఆధ్యాత్మిక శోభ

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని మహాగావ్ హనుమాన్ ఆలయంలో మూడు రోజుల పాటు ఆధ్యాత్మిక సత్సంగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ రాథోడ్ యశ్వంత్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం యోగాజి మహారాజ్ ప్రవచనాన్ని వినిపించారు. హనుమాన్‌లో ఆలయంలో మూడు రోజుల కార్యక్రమానికి గణేష్ మహారాజ్ కొల్హారి, సూరజ్ మహారాజ్ ఏమాయికుంట, లింబాజి మహారాజ్ కైలాష్ టేక్డి, వస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రెడ్డి నాయక్, నాయకులు రఘునాథ్, సచిన్ జాదవ్ ఉన్నారు. భీంపూర్‌లో ఫులాజి బాబా 18వ వార్షికోత్సవం మండలంలోని భీంపూర్ గ్రామంలో పరమహంస సద్గురు ఫూలాజిబాబా ధ్యాన కేంద్రంలో 18వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఇంగ్లే కేశవ్, సర్పంచ్ రాథోడ్ విష్ణు, మాజీ జెడ్పీటీసీ హేమలత బ్రిజులాల్, న్యానోబా పుష్కర్, వెంకట్ రావ్, మంగులాల్, విఠల్, శివాజీ పటేల్, ప్రకాష్, ఫకిరా, ప్రకాష్, శైలేందర్, లక్ష్మణ్, గోవింద్‌రావు, దినేష్, సురేందర్ ఉన్నారు.

ఘనంగా గోదాదేవి కళ్యాణం

నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్ కాలనీలోని శ్రీవాణి విద్యానికేతన్‌లో శనివారం గోదాదేవి కళ్యాణం కన్నుల పండుగగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అజయ్‌బాబు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, కట్నకానుకలు సమర్పించారు వెంకటరమణాచారి ఆధ్వర్యంలో పలువురు వేదపండితులు కళ్యాణాన్ని నిర్వహించారు. పట్టణానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విష్ణు సహస్రనామ పారాయనం నిర్వహించారు. ఈ సందర్భంగా పలురకాల నైవేద్యాలు సమర్పించారు.

కడ్తాల్‌లో వైభవంగా సంక్రాంతి వేడుకలు

నవతెలంగాణ-నిర్మల్

సోన్ మండలం కడ్తాల్ గ్రామంలోని అయ్యప్ప ఆలయంలో నామస్మరణ సంకీర్తనలు, శరణుఘోషతో పులకరించింది. ఆలయంలో సంక్రాంతి వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ అనంతరం అలంకార ప్రియుడైన స్వామికి విశేషపూజలు చేశారు. రంగురంగులపూలతో అలంకరించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఆభరణాలను గ్రామ పురవీధులగుండా ఊరేగించారు. అనంతరం ఆభరణాలను స్వామివారికి అలంకరించారు. ఉమ్మడి జిల్లాలోనే మొదటి అయ్యప్ప ఆలయం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మణికంఠున్ని దర్శించుకున్నారు. తదనానంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ గురుస్వామి నర్సారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ ధర్మశాస్త్ర ట్రస్టు సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

ట్రాక్టర్ యాజమానుల నిరసన



నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలో పలు కేజ్ వీల్ ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేయడాన్ని నిరసిస్తు మండల ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. స్పందించిన రాహుల్ గైక్వాడ్ ట్రాక్టర్ యాజమానులతో చర్చలు నిర్వహించారు. రైతుల పట్ల పోలీసులకు ఎలాంటి కోపం ఉండదని రోడ్లను సంరక్షించుకుంటూ తమ పనులు చేసుకోవాలని ఎస్సై సూచించారు. అన్ని గ్రామాల రైతుల కంటే ముందే గత పది సంవత్సరాల క్రితమే మండల ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ ఇనుప చక్రాలకు పట్టీలు, ట్రాలీలను ఏర్పాటు చేసుకున్నామని సర్పంచ్ ముత్యంరెడ్డి తెలిపారు. రైతు శ్రేయస్సు దృష్ట్యా పోలీసులు సానుకూలంగా వివరించాలని సర్పంచ్ కోరారు.